# 2

# క్రీస్తు క్రియలను చేయుట

## (యోహాను 14)

*"నేను తండ్రియొద్దకు వెళ్ళుచున్నాను గనుక నేను చేయు క్రియలు నాయందు విశ్వాసముంచు వాడును చేయును; వాటికంటె మరి గొప్పవియు అతడు చేయునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. మీరు నా నామమున దేనినడుగుదురో తండ్రి కుమారునియందు మహిమ పరచబడుటకై దానిని చేతును; నా నామమున మీరు నన్నేమి అడిగినను నేను చేతును" (12-14 వచనాలు).*

ఆయన సిలువ వేయబడబోవు ముందు రాత్రి మేడ గదిలో ప్రభువు ఆయన అపొస్తలులను ధైర్యపరచినట్టుగా, వారు ఆయన పనిని లోకములో కొనసాగించెదరని వారికి చెప్పాడు. ప్రతి విశ్వాసి చేయులాగుననే, యేసు కూడ ఆయన జీవితమును గూర్చి కొన్ని తీర్మానాలను చేసాడు; ఆయన వెళ్ళిపోయిన తర్వాత ఆయన పనిని కొనసాగించుటకు ప్రతి విషయమును సిద్ధపరుస్తున్నాడు. ఆయన జీవితమును మరియు కార్యమును కొనసాగించుటకు ఆపొస్తలులను సిద్ధపరచుటలో, మూడు సంవత్సరములు పని చేశాడు. ఆయన ఒక పనిని ప్రారంభించుటకు, "క్రైస్తవ్యము" అని మనము పిలుస్తున్న పనిని ప్రారంభించుటకు వచ్చాడు. ప్రపంచమంతటా ఆయన పని వ్యాప్తిచెందేలా మరియు స్వస్థపరచే దాని కిరణాలను ఆయన మరల వచ్చువరకు పంపించేదే ఆయన పనియైయుంది.

ఆయన కొరకు అపొస్తలులు చేయవలసిన పనిని గురించి ప్రత్యేకించి వారికి ఏమి చెప్పారు?

### స్వభావంలో ఆయన పనులువలె

*స్వభావంలో, అపొస్తలుల పనులు యేసు చేసిన పనులవలే ఉంటాయి.* "నేను చేయు క్రియలు నాయందు విశ్వాసముంచువాడును చేయును (14:12ఎ). యేసు క్రియలను మనము చూచినట్టయితే వాటి పవిత్రత, మహిమ మరియు చాలా దూరంచేరే ప్రభావము మనకు భక్తిపూర్వక భయమును కల్గిస్తాయి. లేఖనములలో గ్రుడ్డివాని కన్నులు తెరచినట్లు, కుష్ఠరోగిని స్వస్థపరచినట్లు, చనిపోయినవారిని లేపుట మరియు ఖచ్చితమైన ప్రసంగాలు బోధించినట్లు మనము ఆయనను చూస్తాము. అలాగైతే, ఆయన చేయు క్రియలను ఆయన శిష్యులు కూడ చేయగలరని చెప్పుటలో అర్థమేమిటి?

ఆయన వారిని ప్రోత్సహించుట రెండు దిశలలో వెళ్ళింది. అపొస్తలులు ఏమి చేస్తారో దానిని గురించి మొదట మాట్లాడారు - వారు చేయుబోవు అద్భుతములు మరియు ప్రసంగములు పరిశుద్ధాత్మద్వారా మాట్లాడుట. ఇంకనూ, ఆయన చేయుక్రియలవలనే, క్రైస్తవులు చేయు మంచిక్రియలు ఉండునని ఆయన ఆలోచించారు. యేసు పనులన్నీ తండ్రిని మరియు ఆయన తీసుకురాబోవు నిత్య జీవమును సూచించుచున్నవి. యుగ సమాప్తివరకు

ఆయన అనుచరులు ఈ విధమైన కార్యములు చేయవలసి ఉంది. క్రీస్తు క్రియలు సహన శక్తిలో నిత్యమైనవి, ప్రాథమిక ఉద్దేశంలో ఆత్మసంబంధమైనవి, అపవాది క్రియలను లయపరుచుటలో క్రియాశీలతగలవి.

## గుణంలో ఆయన పనులవలె

*గుణంలో, అపొస్తలుల కార్యములు యేసు చేసిన వాటికంటె గొప్పవైయుంటాయి.* "నేను తండ్రియొద్దకు వెళ్ళుచున్నాను గనుక వాటికంటె మరి గొప్పవి అతడు చేయును" (14:12బి). యేసు చేసిన కార్యముల కంటె గొప్ప కార్యములు అపొస్తలులు, తర్వాత అనుచరులు ఎలా చేయగలరు?

ఆయన తెచ్చిన రక్షణను ఇతరులకు అన్వయించుట ద్వార యేసు కంటె గొప్పకార్యములు క్రైస్తవులు చేయుదురు. ఈ తరువాత కార్యములు జనుల జీవితాలలో యేసు సృజించిన మరియు స్థిరపరచిన రక్షణను తెస్తాయి. పాపములు క్షమించబడును, అత్మలు విమోచించబడును, మరియు జనులు దేవుని సహవాసమునకు తేబడతారు. రాబోవు ఫలితాలు గతములో చేసిన పనులకంటె గొప్పగా ఉండబోతాయి. వాస్తవికత ఎల్లప్పుడు సిద్ధపాటు కంటె ఎక్కువ వాస్తవికతను ఉత్పన్నం చేస్తుంది. ఏది గొప్పది: ఒక స్త్రీ ఆమె గర్భములో మోస్తున్న బిడ్డ లేదా ఆ బిడ్డ లోకములోనికి ప్రవేశించి ఒక అశ్చర్యమైన మానవుడుగా ఎదుగుటయా? ఏది గొప్పది: నాటి వ్యవసాయం చేయడానికి సిద్ధము చేయబడిన భూమియా లేక మనుష్యులను పోషించే మరియు భోజనమునకు ఉపయోగించే రొట్టెయా?

పెంతెకొస్తు దినమున, యేసు చేసినవన్నిటి ద్వార కలిగిన గొప్ప సువార్త సంపూర్ణముగా ప్రసంగిచబడెను. మూడువేలమంది ఆ సువార్తను అంగీకరించిరి మరియు యిక్కడ సమృద్ధిగల జీవితమును మరియు రాబోవు లోకములో నిత్య జీవమును పొందుటకు రక్షింపబడిరి. రక్షణను సాధ్యపరచుటకు యేసు చేసినది ఎంతో గొప్పది – యేసు ఏది చేయతలంచెనో దాని నెరవేర్చి నందున, యెరూషలేములోని ప్రజలు రక్షణపొందునట్లు చేసిన సువార్త కార్యం ఎంతో గొప్పది. ఎందుకనగా, యేసు చేయదల్చుకొన్న దానిని అది నెరవేర్చింది.

## అధికారములో ఆయన పనులవలె

*అధికారములో, యేసుకు మారుగా అపొస్తలుల కార్యములు జరుగవలసియుండెను.* ఆయన తండ్రి యొద్దకు వెళ్ళుచున్నందున వారు ఆయన పనులు చేస్తారు (14:12సి). దేవుని నిత్య సంకల్పాన్ని ఆయన సరియైన స్థలములో ఉంచాడు. అపొస్తలులు మరియు ఆయన ఇతర అనుచరులను ఆయన కార్యమును ముందుకు తీసుకొనిపోవాలి. ఆయన పనిని ఆయన ప్రకటించాడు మరియు దానిని సాధ్యము చేశాడు, కాని ఆయన శిష్యులను నెరవెర్చమని కోరాడు. ఆయన గొప్ప అధికారము ద్వారా, వారు వెలుపలికి వెళ్ళి మరియు సువార్తను ఇతరులకు అన్వయింప చేస్తారు. ఆ విధముగా చేయుటలో వారు క్రీస్తుయొక్క రాయబారులుగా ప్రజలముందు నిలబడతారు.

## బలములో ఆయన కార్యములవలె

*బలములో, అపొస్తలులు ఆయన శక్తి ద్వారా క్రియలు జరిగించాలి.* "మీరు నా నామమున

దేనినడుగుదురో తండ్రి కుమారునియందు మహిమ పరచబడుటకై దానిని చేతును నా నామమున మీరు నన్నేమి అడిగినను నేను చేతును" (14:13, 14). అపొస్తలులు ఒంటరిగా ఆయన పనిని చేయవలిసి యుండలేదని వారు తెలుసుకొనవలెనని యేసు కోరాడు. ప్రార్థన ద్వారా తండ్రి వారికి వనరులు కల్గిస్తాడని వారు గ్రహించడిగినప్పుడు, వారు పొందుతారు; వారు చేయవలసినదేదనగా, యేసు నామమున అడగాలి, మరియు వారికి కావలిసినదంతయు అనుగ్రహించబడును.

ద్వితీయార్థముగా యేసు వాగ్దానము మనకు అన్వయించబడుతుంది. ఆయన ఆజ్ఞ ఇవ్వడములో (మత్తయి 28:18-20) ఆయన శిష్యులు బయటకు వెళ్ళి ఆయన సందేశమును ఇతరులకు చెప్పినప్పుడు యేసు వారితో ఉంటానని ఆయన వారికి వాగ్దానము చేశాడు. ఆయన బలము, జ్ఞానము మరియు సహాయము ఆయన తండ్రియొద్దకు వెళ్ళిన తరువాత వారిని వెంబడించెను. మరియు ఆయన దైవత్వపు ఉనికి మనము మన మధ్య ఉన్నవారికి బోధించునప్పుడు మనతో ఉంటుంది.

**ముగింపు**

రాబోవు దినములలో చేయవలసిన పనులను గురించి మనకు మరియు అపొస్తులులకు ఆ మేడగదిలో యేసు ఎలాంటి హెచ్చరికను యిచ్చారు! ప్రభువును అనుసరించువారు ఆయన చేసినట్టే పనులను చేస్తారు, ఆయన చేసిన దానికంటె గొప్ప పనులు వారు చేస్తారు, వారు ఆయనకు మారుగా చేస్తారు, మరియు వారు ఆయన పనిని ఆయన బలముతో చేస్తారు. అపొస్తలులకు ఆయన మాటలు కావలిగా ఉంటాయి, ఆయన తిరిగి వచ్చు వరకు ఈ లోకములో క్రీస్తు యొక్క క్రియలను చేయుటలో శ్రద్ధగలిగి యుండునట్టు ఆయనను వెంబ డించువారిని ఆయన మాటలు సైగచేసి పిలుస్తున్నాయి.

---

*"మీరు విశ్వాసము ద్వారా కృప చేతనే రక్షింప బడియున్నారు; ఇది మీవలన కలిగినది కాదు, దేవుని వరమే. అది క్రియలవలన కలిగినది కాదు గనుక ఎవడును అతిశయపడ వీలులేదు. మరియు వాటియందు మనము నడుచుకొనవలెనని దేవుడు ముందుగా సిద్ధపరచిన సత్క్రియలు చేయుటకై, మనము క్రీస్తు యేసునందు సృష్టింపబడినవారమై ఆయన చేసిన పనియైయున్నాము (ఎఫెసీయులకు 2:8-10)."*

*"ఆలాగే విశ్వాసము క్రియలు లేనిదైతే అది ఒంటరిగా ఉండి మృతమైనదగును" (యాకోబు 2:17).*